నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 323 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 04, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

బెంగాల్‌లో మమతా బెనర్జీదే హవా

బీజేపీ హవాకు దీదీ అడ్డుకట్ట

ఏకపక్షంగా దూసుకుపోతున్న తృణమూల్ కాంగ్రెస్

న్యూఢిల్లీ,జూన్4(నమస్తే ఉదయం): పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ దూసుకుపోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా.. అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం మిగతా.. 2లో

జేజమ్మా... పాలమూరు నీకే

జేజేలమ్మ..

- మహబూబ్ నగర్ కా మహారాణి.. డీకే అరుణమ్మ
- ఉత్కంఠ పోరులో అరుణమ్మ అరుదైన విజయం..
- సీఎం సొంత జిల్లాలో కాంగ్రెస్ కు షాక్
- 5 వేలపై చిలుకు ఓట్లతో డీకే అరుణ విక్టరీ..
- కాంగ్రెస్‌కు లీడ్ కొడంగల్, షాద్ నగర్, జడ్చర్ల..
- బిజెపిని గెలిపించిన పాలమూరు, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర

బిజెపి శ్రేణుల్లో సంబరాలే సంబరాలు

మహబూబ్ నగర్,జూన్ 4 (నమస్తే ఉదయం): నువ్వా నేనా అన్నట్లుగా పోరు మొదలైంది.. హేమ హేమీల మధ్య గంట వాతావరణం నెలకొంది.. ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి.. అయినప్పటికీ రౌండ్ల వారీగా మెజారిటీని కనబరుస్తూ.. ప్రతి రౌండ్ కి అభిమానుల్లో ఉత్కంఠను దూరం చేస్తూ అనుకున్న విజయాన్ని సాధించింది.. పాలమూరు పార్లమెంటు సింహాసనాన్ని ఎక్కాలన్న లక్ష్యాన్ని చేదించింది.. ఉత్కంఠ భరితంగా సాగిన మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికలలో లెక్కింపు సందర్భంగా కనిపించిన దృశ్యం ఇది. చివరిదాకా క్రికెట్ మ్యాచ్ తరహాలో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో చివరికి బిజెపి అభ్యర్థికి డీకే అరుణ ఘన విజయం వరించింది. పాలమూరు పార్లమెంట్ ఓట్ల లెక్కింపు సందర్భంగా ప్రత్యేకతలకు ఒకసారి తెర తీస్తే.. ఇలా మొదలైంది.. ఉదయం ఎనిమిది గంటలకు జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. స్వల్ప మెజారిటీయే అయినా మొదటి రౌండ్ నుంచే మొదటినుంచి బిజెపి అభ్యర్థి పీకే అరుణ ఆధిపత్యాన్ని కనుబరుస్తూ వచ్చారు. ప్రధానంగా నారాయణపేట, దేవరకద్ర, మక్తల్, మహబూబ్ నగర్లలో బిజెపి అధిపత్యం చాటగా, కొడంగల్, షాద్ నగర్, జడ్చర్ల లో కాంగ్రెస్ అధిపత్యాన్ని ప్రదర్శించింది. మొదటి రౌండ్లో కేవలం 628 ఓట్ల స్వల్ప మెజారిటీతో బిజెపి విజయపథం మొదలైంది. అక్కడి నుంచి ప్రతి రౌండ్ లోను మెజారిటీలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ ప్రతి రౌండ్లో మెజారిటీ కనబరుస్తూ ఆమె దూసుకుపోయింది. చివరి దశలో మెజారిటీ తగ్గుతూ రావడంతో విజయం తారుమారవుతుందా అన్న అనుమానాలు కూడా కలిగాయి. కానీ చివరి రెండు రౌండ్లలో ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్న అరుణ విజయం పోస్టల్ బ్యాలెట్లతో కలిపి ఖరారైంది. దీనితో బిజెపి నేతల సంబరాలు సంబరాలు అంటాయి. ఇదీ ఉత్కంఠ.. కేవలం 256 ఓట్ల మెజారిటీతో

బిజెపి ఆధిపత్యం మొదలైంది. మూడవ రౌండ్ వచ్చేసరికి అది 845 కు చేరింది. నాలుగవ రౌండ్ లో ఏకంగా 5652 కు చేరగా ఐదో రౌండ్ వచ్చేసరికి 10, 416 కు చేరింది. అయితే ఆరో రౌండు నుంచి కొంత హెచ్చుతగ్గులు ప్రారంభమయ్యాయి. ఆరవ రౌండులో 9410 కి మెజారిటీ తగ్గగా, ఏడో రౌండ్ వచ్చేసరికి అది 8469 కి దిగింది. అయితే మళ్లీ 8 వ రౌండ్ కు 10695కు పెరిగింది. తొమ్మిదో రౌండ్లో మళ్లీ 9058కి తగ్గిన, పదవ రౌండ్ వచ్చేసరికి 15,571కు పెరిగింది. 11 రౌండ్ లోను స్వల్పంగా తగ్గి 15, 067 దగ్గర నిలబడింది. అయితే 12 రౌండ్లో మరోసారి 8101 కి పడిపోయింది. దీనితో అందరిలోనూ ఉత్కంఠ మొదలైంది.13 ,14 రౌండ్లలో తిరిగి 13000 దాటిన మెజారిటీ,16,17 రౌండ్లు వచ్చేసరికి ఎనిమిది వేల పైచిలుకు ఓట్ల దగ్గరికి వచ్చింది. చివరి రెండు రౌండ్లలో ఆదిత్యాన్ని చివరి రెండు రౌండ్లలో నువ్వా నేనా అన్న రీతిలో కొనసాగిన పోటీలో చివరికి వంశీచందర్ రెడ్డి పైన అరుణమ్మ ఘనవిజయం సాధించింది. బలాబలాలు ఇలా.. నియోజకవర్గ వారీగా బలాబలాలను చూసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్లో డీకే అరుణ 62,560 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి 84414 ఓట్లతో ముందంజలో ఉన్నాడు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి ఏకంగా 21854 ఓట్ల మెజారిటీ రావడం విశేషం. అయితే నారాయణపేటకు వచ్చేసరికి ఇదే తరహాలో బిజెపి అధిపతి అని కనబరిచింది. ఇక్కడ బిజెపి అభ్యర్థి డీకే అరుణకు 77, 046 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి 57,162 ఓట్లు వచ్చాయి. బిజెపి ఏకంగా 19884 ఓట్ల మెజారిటీని ఇక్కడ సాధించింది. ఇక మహబూబ్నగర్ పార్లమెంట్ లోను డీకే అరుణ ప్రభావమే కనిపించింది. ఇక్కడ అరుణకు 80874 ఓట్లు రాగా వంశీచంద్ర రెడ్డికి 73273 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బిజెపి 7601 ఓట్ల మెజారిటీని సాధించింది. జడ్చర్లలో డీకే అరుణకు 66,639 ఓట్లు రాగా, వంశీ కి 71 518 ఓట్లు వచ్చాయి. ఇక్కడ 4879 ఓట్ల స్వల్ప మెజారిటీతో బిజెపి వెనుకబడింది. ఇక దేవరకద్రలో నువ్వా నేనా అన్నట్లు జరిగిన పోటీలో డీకే అరుణ 72 వేల 538 ఓట్లు సాధించగా, చల్ల 70,728 ఓట్లు సాధించారు. ఇక్కడ బిజెపికి 1810 ఓట్ల స్వల్ప ఆదిక్యత వచ్చింది. ఇక మొత్తం నియోజకవర్గంలో 78 వేల 994 ఓట్లతో అరుణ ముందంజలో నిలువగా వంశీ 69916 ఓట్లతో ఓట్లు సాధించి 9078 ఓట్ల తేడాతో వెనుకబడ్డాడు.ఇక షాద్నగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ 76,100 ఓట్లు సాధించగా డీకే అరుణ 68096 ఓట్లతో వెనుకబడింది.ఇక్కడ కాంగ్రెస్ కు 8004 ఓట్ల ఆదిత్యం వచ్చింది.మూడు నియోజకవర్గాలు కాంగ్రెస్ ను ముందుకు నడిపిస్తే నాలుగు నియోజకవర్గాలు బిజెపిని గెలిపించాయి.

తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

- అందుకోని డబుల్ డిజిట్ టార్గెట్..
- 14 సీట్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం
- 8సీట్లతో సరిపెట్టుకోనున్న హస్తం
- కాంగ్రెస్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్
- తన సీటును దక్కించుకున్న ఎంఐఎం
- మాధవీలతపై అసదుద్దీన్ ఘన విజయం..
- వరుసగా 5సార్లు గెలిచిన రికార్డు
- లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం
- సొంత జిల్లాలో సిఎం రేవంత్‌కు ఝలక్
- ఓటమి దిశగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్
- గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ

హైదరాబాద్,జూన్4(నమస్తే ఉదయం): తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్.దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. మిగతా.. 2లో

లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

- మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు దక్కని సంపూర్ణ మెజార్టీ
- 240 సీట్ల వద్దే ఆగిన బిజెపి ప్రయాణం
- మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు
- మెజార్టీ ఎన్‌డిఎ పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యం
- ఎన్‌డిఎలో కీలకం కానున్న చంద్రబాబు, నితీశ్ కుమార్
- ఆచితూచి అడుగులు వేయనున్న కాంగ్రెస్ కూటమి
- నేడు ఎన్‌డిఎ కూటమి నేతల సమావేశం

న్యూఢిల్లీ,జూన్4(నమస్తే ఉదయం): సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల పలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి మిగతా.. 2లో

మూడోసారి అధికారం కమలదళానిదే..

- సీట్లు తగ్గినా.. అధిక్యం దిశలో ఎన్డీయే..!
- 300 మార్క్ సీట్లలో ఆధిక్యం
- పలు రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా బీజేపీ
- గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం
- రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు
- బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ
- 29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
- ఒడిశాలో ముగిసిన నవీన్ పట్నాయక్ శకం
- బీజేడీ ప్రభుత్వానికి బీజేపీ చెక్
- నవీన్ డబుల్ హ్యాట్రిక్ ఆశలకు బ్రేక్
- ఫలితాల సరళిలో వెనుకంజలో బీజేడీ
- స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ అడుగులు

న్యూఢిల్లీ,జూన్4(నమస్తే ఉదయం): సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోందగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా మిగతా.. 2లో

ఆంధ్ర రాష్ట్రానికి శని వదిలింది..

విజయోత్సవ సంబరాలు...

రాజేంద్రనగర్,జూన్ 04(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెదేపా ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు నివాళులర్పించారు. టపాకాయలు పేలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ప్రధాన రహదారుల్లో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఎగరేసి సంబరాలు జరుపుకున్నారు..జై బాబు,జై జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు.ప్రధాన కూడలిలో బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా మ్యాడం రామేశ్వర్ రావు మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రానికి శని వదిలిందని అన్నారు.అభివృద్ధి ప్రదాత చంద్రబాబును గెలిపించిన ఏపీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందనున్నాయని తెలిపారు.దేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు కీలకంగా మారనున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ విజయోత్సవంలో రాజేంద్రనగర్ సర్కిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10-12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హెూరా హెూరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యంలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బీజేపీ తరపున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు. తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఓవైసీ. అయితే బీజేపీ నుంచి భగవంత రావు, బీఆర్ఎస్ నుంచి పుస్తే శ్రీకాంత్, కాంగ్రెస్ నుంచి ఫిరోజ్ ఖాన్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024లో ఇదే హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేశారు. అయితే ఎప్పుడూ లేనంత టఫ్ ఫైట్?ను ఎదుర్కొన్నారు. బీజేపీ తరపున విరించి హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మాధవి లత పోటీ చేశారు. చివరి వరకు హెూరా హెూరీగా సాగిన పోరులో మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. దీంతో వరుసగా ఐదు సార్లు ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. మరోవైపు సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది. ఇక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ విజయం దాదపుగా ఖారారు అయ్యింది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 8 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పేలా లేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 25,957 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేయడం ఖాయం. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బిఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటి కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపి కి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

బెంగాల్‌లో మమతా బెనర్జీదే హవా

(మొదటి పేజీ తరువాయి)

కమలదళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేకపోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా పైపెచ్చు మరో సీటు పెంచుకుని టీఎంసీ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల అనంతరం, రాష్ట్రంలో అల్లర్లు రేగాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందు సందేశ్‌కాలి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఇది టీఎంసీని దెబ్బతీస్తుందని అనుకున్నారు. కానీ, ఆ తర్వాత ఘటన గురించి భిన్నమైన వాస్తవాలు ముందుకు వచ్చాయి. దీదీ ఎప్పటిలాగే తన హవాను కొనసాగించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ టీఎంసీ తన మార్క్ రిజల్ట్‌ను తెచ్చుకునే అవకాశాలు ఉన్నట్టు ఫలితాల సరళి ద్వారా తెలుస్తున్నది. దీంతో ఫైర్ బ్రాండ్ దీదీని అడ్డుకోవడం అంత సులువు కాదని, స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా ఆమె జైత్రయాత్ర కొనసాగిస్తారనే అంచనాలు వస్తున్నాయి.

చేవెళ్లలో గడ్డపై మొట్టమొదటిసారి భారతీయ జనతా పార్టీ కైవసం

1,79,021 ఆధిక్యంతో గెలుపొందిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

చిలుకూరు గ్రామంలో బిజెపి గెలుపు సంబరాలు, సీట్ల పంపిణీ.

మొయినాబాద్, జూన్ 4(నమస్తే ఉదయం): చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధించిన 1,79,021 ఆధిక్యంతో గెలుపొందిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచిన సందర్భంగా మండల పరిధిలోని చిలుకూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు మంచిరేవుల శ్రీరాములు ,మాజీ ఎంపిటిసి సహదేవ్ గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించారు. బాణాలను పేల్చారు అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు మెయిన్ రోడ్‌పైన ఆనందోత్సవంలో నాయకులు, కార్యకర్తలు బానసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని విజయోత్సవం జరుపు కున్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

(మొదటి పేజీ తరువాయి)

బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోదీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహర్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోదీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోదీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల పక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళు అప్రతిహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఎన్డీయే కూటమి 292 స్థానాల్లో మెజార్టీలో కొనసాగుతోంది. దాదాపు ఇవే స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉంది. వీలేతై తగ్గే ఛాన్స్ కూడా ఉంది కానీ.. పెరిగే ఛాన్స్ అయితే లేదు. ఈ కూటమిలో ఇప్పుడు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ.. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కీలక పాత్ర పోషించనున్నాయి. ఎందుకంటే.. బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధించింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలంటే ఇంకా 30 సీట్లు కావాల్సి ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే.. మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. వీరికి జనసేన కూడా తోడు కానుంది. అంతేకాకుండా.. ఎన్డీయేలోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. ఇంతకాలం ఎన్‌డిఎ పక్షాలకు పెద్దగా విలువ ఇవ్వని మోదీ నాయకత్వాన్ని వీరు అంత సులువుగా అంగీకరిస్తారా అన్నదే ప్రశ్న. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా.. ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాడాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకం కానుంది. అందుకే.. వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన.. జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే చర్చ నడుస్తోంది. అయనే కాదు.. మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే.. ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే సందేహం బలంగా వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించు కుని.. ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా? లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎ పక్షాలకు గాలం వేసే అవకాశం లేకపోలేదు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తరవాతనే అసలు రాజకీయం మొదలు కానుంది.

ఉమ్మడి వరంగ్‌లో కాంగ్రెస్ సత్తా

వరంగల్, మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు

భారీ మెజార్టీతో గెలచిన బలరామ్ నాయక్, కావ్య

వరంగల్,జూన్4(నమస్తే ఉదయం): ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు హోరా హోరీగా జరిగినప్పటికీ ఫలితాలు మాత్రం వన్ సైడ్ అయ్యాయి. కౌంటింగ్ ప్రారంభం నుండి చివరి వరకు కాంగ్రెస్ అభ్యర్థులు రౌండ్ రౌండ్ కు మెజార్టీని కొనసాగించారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అనుకున్న ఎవ్వరు ఊహించని స్థాయిలో మెజార్టీ రావడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ హవా ముందు బిజేపి వాడిపోగా.. కారు కదలలేక పోయింది. వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ తో ప్రారంభమైన మెజార్టీ ప్రతి రౌండ్ కు మెజార్టీ పెరుగుతూ చివరి రౌండ్ వరకు కొనసాగింది. వరంగల్ పార్లమెంటు లో బిజేపి రెండవ స్థానానికి నిలవగా, బీ అర్ ఎస్ మూడవ స్థానానికి పరిమితమైంది. మహబూబాబాద్ లో బీ అర్ ఎస్ రెండవ స్థానంలో ఉండగా బిజేపి మూడవ స్థానానికి వెళ్ళింది. గెలుపు పై ధీమాతో ఉన్న కడియం కావ్య కౌంటింగ్ సెంటర్ కు ఆలస్యంగా వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని అనుకున్న కాంగ్రెస్ విజయం ఖాయమనుకున్నారు. కానీ ఈ రోజు ఫలితాల్లో పెద్ద సంఖ్యలో మెజార్టీ వస్తుందని ఎవరు ఊహించ లేదు. ఎవరు గెలిచినా లక్ష లోపు మెజార్టీతో గెలుస్తారు అనుకున్నారు. కానీ అంచనాలకు మించి 3 లక్షల 49 వేల 165 మెజార్టీతో సమీప బీ అర్ ఎస్ అభ్యర్థి మాలోతు కవిత పై కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు. మహబూబాబాద్ పార్లమెంట్లో పరిధిలో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా ఉండడం ఒక కారణమైతే. మరో కారణం బీ అర్ ఎస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకతకు తోడు బిజేపి అభ్యర్థి బలమైన అభ్యర్థికకపోవడంతో పాటు బిజేపి పార్టీ సైతం బలంగా లేదు. దీంతో నేడు వెలువడిన ఫలితాలతో ప్రజలు ఏక పక్షంగా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3 లక్షల మెజార్టీ సాధించారు. ఇక వరంగల్ పార్లమెంట్ పరిధిలో కూడా ఊహకందని మెజార్టీని సాధించింది కడియం కావ్య. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఢీ అంటే ఢీ అనే విధంగా పోటీపడ్డారు. ఇక్కడ త్రిముఖ పోటి నెలకొన్న. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరూ గెలిచిన 50 వేల లోపు మెజార్టీ వస్తుందని అంచన వేశారు.

అంతేకాదు కాంగ్రెస్ పార్టీ, ఆ అభ్యర్థి సైతం తక్కువ మెజార్టీతో విజయం సాధిస్తామని అనుకున్నారు. కొన్ని ఎగ్జిట్ పోల్ సంస్థలు వరంగల్ పార్లమెంటులో బీజేపీ గెలుస్తుందని చెప్పారు. కానీ అంచనాలు తారు మారై కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఊహించని విధంగా 2 లక్షల 19 వేల 691 మెజార్టీతో సమీప బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై విజయం సాధించింది. కడియం కావ్యకు బీజేపీ పార్టీ అభ్యర్థి పై ఉన్న వ్యతిరేకత, బీఆర్ఎస్ అధికారానికి దూరం కావడం కలిసివచ్చిన అంశాలుగా చెప్పవచ్చు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలిచిన వరంగల్ తీర్పు, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా ఎంపీ వచ్చేసరికి ఓట్లు కాంగ్రెస్ కు మళ్ళాయి. ఏది ఏమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు స్థానాల్లో రికార్డ్ స్థాయీ మెజార్టీ రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పవచ్చు.

మూడోసారి అధికారం కమలదళానిదే..

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్‌లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకు పోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు

డాక్టర్ జి. వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించిన ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నీరజ ప్రభాకర్

రాజేంద్రనగర్, జూన్4(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో జాయింట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మే 31న పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ములుగు లోని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిపాలన కార్యాలయము ఉపకులపతి డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ , డాక్టర్ జి. వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు.డాక్టర్ జి.వెంకటేశ్వర్లు ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పడినప్పటి నుండి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అకాడమిక్ కౌన్సిలింగ్ మెంబర్గా, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులుగా సేవలను అందించారు.

యూనివర్సిటీ అభివృద్ధికి, సిద్దిపేట జిల్లా ములుగు గ్రామములో పరిపాలన భవన ఏర్పాటుకు ఆయన ఎనలేని కృషి చేశారు. అంతేకాక, బోర్డ్ ఆఫ్ మేనేజ్ మెంట్ సమావేశంలో ఆయన విలువైన సూచనలు చేశారు. ఇది విశ్వవిద్యాలయం యొక్క సమగ్ర అభి వృద్ధికి దోహదపడింది. వారి సేవలకు విశ్వవిద్యాలయ పరిపాలన భనములో యూనివర్సిటీ అధికారుల, విద్యార్థుల మరియు సిబ్బంది సమక్షములో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమములో డాక్టర్ బి. నీరజ ప్రభాకర్, వైస్ ఛాన్సలర్బీ యూనివర్సిటీ అధికారులు డాక్టర్ ఏ భగవాన్, డాక్టర్ విజయ, డాక్టర్ శ్రీనివాసన్ , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీలో టీడీపీ కూటమి గెలవడం

ప్రజా విజయం

టీటీడీపీ అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వరరావు

టిడిపి అధినేత చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన రామేశ్వరరావు

రాజేంద్రనగర్, జూన్4(నమస్తే ఉదయం): ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు పాలనకు చమర గీతం పాడి ప్రజలు

సుపరిపాలన ప్రజా సంక్షేమం రాష్ట్ర ప్రగతి కోసం నిరంతరం పనిచేసే టిడిపి అధినేత చంద్రబాబుకు ప్రజలు అఖండ విజయం సాధించటం ప్రజా విజయ మని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వరరావు అన్నారు. మంగళవారం ఏపీలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా రామేశ్వరరావు టిడిపి అధినేత చంద్రబాబు నాయు డుకు శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామేశ్వరరావు మాట్లాడుతూ... అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని మరోసారి ప్రజలు నిరూపించారన్నారు. ప్రజా విజయంతో ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలు సుపరిపాలన మరోసారి చూస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీగా వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన పార్టీ అన్నారు. తెలుగు మాట్లాడే ప్రజల ఔన్నత్యాన్ని టిడిపి వ్యవ స్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామా రావు ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లి ప్రజల హృదయా లలో నిలిచిపోయారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చంద్రబాబు నాయుడు మరోసారి మంచి పాలన అందించి రాష్ట్ర ప్రగతి, సంక్షేమ పథకాలతో ప్రజలు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

మల్కాజ్‌గిరిలో ఈటెల ఘన విజయం...

బిజెపికి భారీ మెజార్టీ ఇచ్చిన మల్కాజిగిరి ఓటర్లు

సందడిగా మారిన బిజేపీ కార్యాలయం

మిఠాయిలు పంచుతూ జోరుగా సంబరాలు

కూకట్‌పల్లి, జూన్ 4 (నమస్తే ఉదయం) ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచిన నేపథ్యంలో కూకట్ పల్లి అసెంబ్లీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కరికీ ఒక్కరు మిఠాయి తినిపించుకుని, పటాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం నృత్యాలతో అలరించి తమ గెలుపుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. దేశంలో మరోమారు ప్రజలు మోడీ ప్రభుత్వానికే పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్షణపల్లి సూర్యారావు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజల తీర్పు కాంగ్రెస్‌కు..

నాగర్ కర్నూల్ నాకు దేవాలయం లాంటిది

వారికోసం ఒక జీతగాడిగా సేవలు చేస్తా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికే పట్టం

మల్లు రవి సాధించిన ఓట్లు 4,02872, ఆదిక్యం 73,524

రెండో స్థానంలో నిలిచిన బిజెపి మూడో స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్

అచ్చంపేట ,జూన్4(నమస్తే ఉదయం): నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ కుమార్‌లు గెలుపు మాదంటే మాదని ఎవరికి వారు దీమా వ్యక్తం చేశారు. గతంలో పోల్చుకుంటే 2024 పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులలో మరింత హై టెన్షన్ మొదలైందని చెప్పవచ్చు. ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో ఐదు అధికార కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ఉండగా, అలంపూర్, గద్వాల అసెంబ్లీ లలో భారత రాష్ట్ర సమితి శాసనసభ్యులు ఉన్నారు. బిజెపి పార్టీ గతంలో నుండి కూడా తన ఉనికిని చాటుకుంటూ నేటి ఎన్నికల్లో మరింత దూకుడు పెంచిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో మంగళవారం ఏర్పడిన ఫలితాల్లో ఉదయం నుండి అభ్యర్థులలో టెన్షన్ కాగా మొదటి రౌండు నుండి చివరి రెండు వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి 73,524 ఓట్లతో మెజార్టీ సాధించారు. ఎవరు ఊహించని రీతిలో బిజెపి పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ 329 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలువగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 278,876 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేల ప్రకారం

ఏడు అసెంబ్లీలో పోలైన ఓట్లు...

నాగర్ కర్నూల్ పార్లమెంటు పోరులో మొత్తం ఓటర్లు 17 లక్షల 38 264 మంది ఓటర్లు ఉండగా 12 లక్షల 7 వేల 471 ఓట్లు పోలియ్యాయి. ఆయా అసెంబ్లీల వారీగా పోలైన ఓట్లు వనపర్తి -1,82,553, గద్వాల - 1,92,300, అల్లంపూర్ - 1,77,780, నాగర్ కర్నూల్ - 1,60,394, అచ్చంపేట - 1,61,301, కల్వకుర్తి - 1,77,226, కొల్లాపూర్ - 1,55,917 వీటిలో స్త్రీలు 8,73, 340 పురుషులు - 8,64.875 , థర్డ్ జెండర్-39 ఉన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ 14,491 ఓట్లు ఉన్నాయి.

నాగర్ కర్నూల్ దేవాలయం లాంటిది..

ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నానని, నాగర్ కర్నూల్ నాకు దేవాలయం లాంటిదని, ఇక్కడి ప్రజలు దేవుళ్ళుగా భావించి వారికి ఒక పూజారిగా అనగా గ్రామీణ భాషలో మాట్లాడుకుంటే ఒక జీతగాడిగా నిత్యం వారికి సేవకుడిగా ఉంటూ ఎక్కడ ఉన్న వారికి అన్నివేళలా అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో అందరూ కలిసికట్టుగా ప్రజాప్రతితులు నా గెలుపుకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, రాజేశ్వర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగిరెడ్డి, గద్వాల అలంపూర్ ఇన్చార్జిలు సంపత్, సరితమ్మ, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో

గణనీయంగా ఓటింగ్ శాతాన్ని మెరుగుపరుచుకున్నాం...

- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 4 (నమస్తే ఉదయం): కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాంతాన్ని గణనీయంగా మెరుగుపరుచుకుంది గత అసెంబ్లీ ఎన్నికల లో కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బండి రమేష్ కి 56% ఓట్లు అంటే 67 వేల ఓట్లు పోలయ్యాయి. కేవలం ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి పోటీ చేసిన సునీత మహేందర్ రెడ్డి కి 48.4% ఓట్లు పోలయ్యాయి అంటే 86000 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. సుమారు 20వేల ఓట్లు అధికంగా కాంగ్రెస్ పార్టీ తెచ్చుకుంది. గత 15 సంవత్సరాలుగా కూకట్ పల్లి లో కాంగ్రెస్ పార్టీకి అసలు లీడరే లేడు అనే పరిస్థితిలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం 15 రోజుల వ్యవధిలో బండి రమేష్ కి కూకట్ పల్లి నియోజకవర్గం సీట్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు రమేష్ తన అస్త్ర శస్త్రాలను సమకూర్చుకొని పోరాటంలోకి దిగి 67 వేల ఓట్లు సాధించారు. అయితే రమేష్ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీని అంటిపెట్టుకొని తన సేవలు కొనసాగించారు. ప్రతిరోజు బాలానగర్ లోని పార్టీ



కార్యాలయం రావడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిం చడం, కార్యకర్తలు ఏ కార్యక్రమానికి పిలిచినా రాను అనకుండ వెళ్లడం పరిచయాలను పెంచుకోవడం ద్వారా పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ప్రకటించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాటిని అమలు చేయడంలో రమేష్ విజయం సాధించగలిగారు. దీంతో ప్రజల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల ధోరణి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గత నెల 13 జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి పార్టీ 86వేల ఓట్లను పొందగలిగింది. దీనిపై ఇన్చార్జి బండి రమేష్ స్పందిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పుంజుకున్నది అనడానికి ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల రిజల్ట్ నిదర్శనం అన్నారు. దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చెరువుగా తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామని నియోజవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. తన అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంటు ఎన్నికల్లో 35% ఓట్లు అధికంగా పార్టీకి వచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

రాజేంద్రనగర్‌లో బిజెపి గెలుపు సంబురాలు..

కొండాకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు

రాజేంద్రనగర్,జూన్ 04(నమస్తే ఉదయం): పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి విజయదుందుభి మోగించడంతో బీజేపీ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు.కేంద్రంలో ఎన్డీయే కూటమి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడం,రాష్ట్రంలో 8 స్థానాల్లో సత్తా చాటడంతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ బీజేపీ శ్రేణులు సందడి చేశారు.వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సంబురాలు జరుపుకున్నారు.చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచిన సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.దీంతో పార్టీ శ్రేణులు విజయోత్సవ

వేడుకలు చేసుకున్నారు. నాయకులు,కార్యకర్తలు పార్టీ జెండాలు పట్టుకొని వీధుల్లో సంబరాలు చేశారు.ఈ క్రమంలో మోదీ మోదీ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ నేపథ్యంలో బీజేపీ నాయకులు సైతం హర్షం వ్యక్తం చేశారు. విజయోత్సవ ర్యాలీలో రాజేంద్రనగర్ కంటె స్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి,జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్,రవీందర్. ఆర్.పవణ్ రాజ్ ,మల్లేష్ ,ప్రధాన కార్యదర్శి ఈ.వేణు రావుల భాస్కర్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,రఘుమారెడ్డి, స్వామి, పెంటయ్య,లక్ష్మీ నారాయణ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేత డాక్టర్ మల్లురవికి శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్,జూన్ 4(నమస్తే ఉదయం):
పిలిస్తే పలికే నేస్తం పేదల పెన్నిధి ఆపదలో ఆపన్న హస్తం అందించే ప్రియతమ నాయకుడు జనహృదయ నేత నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడిగా విజయ ధంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపొందిన సందర్భంగా డాక్టర్ మల్లు రవిని కలుసుకుని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిపీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటమిని అంగీకరించిన చేవెళ్ల

- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

రాజేంద్రనగర్,జూన్04(నమస్తే ఉదయం):
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిల మధ్య హోరాహోరీగా పోటీ సాగింది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఉత్కంఠగా సాగి 7వ రౌండ్ పూర్తియ్యే సరికి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి 90,205 ఓట్ల అధిక్యంలో కొనసాగుతున్నారు. ఈ కౌంటింగ్ విధానం పరిశీలించిన కాంగ్రెస్? అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మధ్యలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు. అనంతరం మీడియాతో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ..దీంతో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్తూ ఓటమిని అంగీకరిస్తున్నట్లు తెలిపారు.నా గెలుపు కోసం కష్టపడిన ప్రతి కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల ఎంపీగా గెలవబోతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

జబర్దస్త్ పిలుస్తోంది రా.. కదలిరా'..

నటి రోజా ఫొటోతో బండ్ల గణేశ్ 'ఎక్స్' పోస్ట్

షాద్ నగర్,జూన్ 4 (నమస్తే ఉదయం):
తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన హాస్య నటుడు,సినీ నిర్మాత బండ్ల గణేశ్..సినీ నటి రోజాను ఉద్దేశించి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్‌పెట్టారు.ఆంధ్రప్రదేశ్‌లోని నగరి అసెంబ్లీ స్థానం నుంచి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేగా బరిలో దిగిన రోజా..ఓటమి అంచుల్లో ఉన్నారు.ఓటమి ఖాయమని దాదాపు తేలిపోయింది.దాంతో ఆమె తన అనుచరులతో కలిసి తిరుపతిలోని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి వెళ్లిపోయారు.ఈ నేపథ్యంలో బండ్ల గణేశ్ ఆమెను ఉద్దేశించి తన ఎక్స్ ఖాతాలో ఒక చమత్కార పోస్టు చేశారు.

'జబర్దస్త్ పిలుస్తోంది రా..కదలిరా.. @%RojaSelvamaniRK అనే టెక్స్ట్ పెట్టి,దానికి రోజా డ్యాన్స్ ఫోజుతో దిగిన ఫొటోను షేర్ చేశారు.బండ్ల గణేశ్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.నెటిజన్‌ల నుంచి రకరకాల కామెంట్లు వస్తున్నాయి.



న్యాయం గెలిచింది...

అధర్మం పాతాళలోకంలోకి పోయింది

ఏపీలో టీడీపీ ఘన విజయం...రాజేంద్రనగర్ సంబురాలు

టీడీపీ సీనియర్ నాయకులు శీలం భూపాల్ రెడ్డి

రాజేంద్రనగర్,జూన్ 04(నమస్తే ఉదయం):
ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంతో మంగళవారం రాజేంద్ర నగర్ సర్కిల్ గగన్ పహాడ్ బస్తీలో సంబురాలు నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు శీలం భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేశారు.జై టీడీపీ... జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు శీలం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... న్యాయం గెలిచింది.అధర్మం పాతాళ లోకంలోకి పోయిందన్నారు. నిండు శాసనసభలో అవమానించిన సందర్భంలో ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఉండే చంద్రబాబు కంటి నుంచి నీటి బొట్టు బయటకు వచ్చిందని,ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగానే శాసనసభలోకి వస్తానని బాబు ప్రతిజ్ఞ చేశారన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబుకు శీలం భూపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మదన్ మోహన్ రెడ్డి

శంషాబాద్, జూన్ 4,(నమస్తే ఉదయం):
చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డికి జూకల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఏనుగు మదన్మోహన్ రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. 1,67,000 పైచిలుకు మెజార్టీతో ఘనవిజయం సాధించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఆయన మంగళవారం కలిసి శుభాకాంక్షలు అందజేశారు. రెండవసారి పార్లమెంట్ సభ్యుడుగా ఎన్నికైన కొండ విశ్వేశ్వర్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

రెండు చోట్లా రాహుల్ మార్క్

వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీలో భారీ మెజారిటీ

దేశవ్యాప్తంగా పుంజుకున్న ఇండియా కూటమి

గతంకంటే ఎక్కవ సీట్లలో గెలుపు దిశగా అడుగులు

మోడీ 400 సీట్ల ఆశలకు గండి

న్యూఢిల్లీ,జూన్4(నమస్తే ఉదయం):
దేశంలో సార్వత్రిక ఎన్నికల సరళిని చూస్తుంటే బీజేపీకి అనుకున్న స్థాయిలో మెజారిటీ రాదని స్పష్టమవుతోంది. అయితే అనూహ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను పోటీచేసిన రెండు స్థానాలలోనూ అన్ని రౌండ్లలోనూ స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తున్నారు. రాహుల్ పోటీ చేస్తున్న వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీ (యూపీ) లోక్ సభ స్థానాలలో రాహుల్ గాంధీ దూసుకుపోతున్నారు. అధికార పక్షం నేతలు రాహుల్ గాంధీని రాజకీయ పరిణితి లేని నేతగా జమకట్టి పప్పు అంటూ గేలిచేసినా ఇప్పటివరకూ ప్రజల పక్షాన తన గళం వినిపిస్తూ ఎంతో సంయమనం పాటిస్తూ వస్తున్నారు రాహుల్ గాంధీ. పైగా దేశవ్యాప్తంగా రాహుల్ చేపట్టిన జోడో యాత్ర సత్ఫలితాలను

ఇస్తోంది. ఈ ఎన్నికలలో తనకు ఎదురే లేదని ఊహించిన ఎన్డీఏ కూడమికి ఇండియా కూటమి అనూహ్య రీతిలో బలం పుంజుకుంది. ప్రధాని మోదీ ప్రతి ఎన్నికల సభలలో చేసిన ప్రసంగాల కన్నా రాహుల్ ప్రసంగాలనే ఎక్కువగా ప్రజలు గమనిస్తున్నారని తెలుస్తోంది. పైగా మోదీ మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలను జనం తిప్పికొడుతున్నారు. గత రెండు ఎన్నికలలో మోదీ గెలవడానికి కారణమైన సంక్షేమ పథకాల కన్నా ఎక్కువగా మోదీ ముస్లిం వ్యతిరేక వార్తలకే ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. అదే సమయంలో రాహుల్ గాంధీ మోదీకి తగిన కౌంటర్ ఇస్తూ తన ప్రసంగాలను కొనసాగించారు. అందుకే ముస్లిం ఓటర్ల మనసులు కూడా రాహుల్ గాంధీ గెలుచుకున్నారు. బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావించిన వారణాసి నియోజకవర్గంలో స్వయంగా ప్రధానే కొన్ని రౌండ్లలో వెనకబడటం చూస్తుంటే స్పష్టంగా ఇండియా కూటమి ప్రభావం కనిపిస్తోంది. వయనాడ్, రాయ్ బరేలీలో 50 వేలనుంచి లక్ష మెజారిటీతో రాహుల్ గాంధీ గెలుపొందే అవకాశాలు ఈ ఎన్నికలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలి, రెండో విడత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఆశించిన మేర సీట్లు రావని తేలి పోయింది. ఇక దక్షిణాదిన సత్తా చాటాలని ప్రయత్నం చేస్తోంది. ఈ తరుణంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో రాహుల్ చేపట్టిన యాత్రకు ఊహించని రీతిలో ఆదరణ అన్ని వర్గాల నుంచి లభించింది. రాహుల్ గాంధీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతో బీజేపీ ఆందోళనకు గురవుతోంది. యూట్యూబ్ లో వీక్షకుల పరంగా చూస్తే రికార్డు బద్దలు కొట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి 40 శాతం వీక్షించగా , యూపీ కాంగ్రెస్ కు సంబంధించి 14 శాతం, ఆప్ ను 13 శాతం, రాహుల్ గాంధీని 11 శాతంగా ఉంటే మోదీని కేవలం 9 శాతం మాత్రమే వీక్షించడం విశేషం. ఈ సారి జరిగిన ఎన్నికలలో రాహుల్ ఎంతో హుందాగా ప్రసంగించిన తీరు, జోడో యాత్రతో పెరిగిన ఆత్మవిశ్వాసం వెరసి రాబోయే కాలంలో కాబోయే ప్రధాని రాహుల్ అనడంలో ఎలాంటి సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా కాంగ్రెస్ కూటమి అంచనాలను తలకిందులు చేస్తున్నది. ఎగ్జిట్ పోల్స్.. ఎగ్జాక్ట్ పోల్స్ కాదని తేల్చి చెబుతున్నది.తాము ఎగ్జిట్ పోల్స్ నమ్మబోమని, తమ పీపుల్స్ పోల్ ప్రకారం 295o సీట్లు ఇండియా కూటమి గెలుస్తున్నట్టు తెలిపింది. కానీ, ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఇందుకు భిన్నంగా.. ఎన్డీయే కూటమే భారీ మెజార్టీతో కేంద్రంలో అధికారాన్ని చేపడుతుందని ఊదరగొట్టింది. 400 సీట్లు కాకున్నా.. అందుకు దరిదాపుల్లో ఎన్డీయే కూటమి సీట్లు సాధిస్తుందని నమ్మబలికింది. కానీ, ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ కూటమి నిజంగానే వారు చెప్పినట్టు అంచనాలను తలకిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నది. ఇప్పటి వరకు ఎన్డీయే కూటమి 296 స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇండియా కూటమి 226 సీట్లల్లో లీడ్‌లో ఉన్నది. ముందుగా ఊహించినట్టు బీజేపీ ఉత్తరాదిన వెనుకబడింది. యూపీ(80 సీట్లల్లో 43 స్థానాల్లో కూటమి ముందంజ)లో కాంగ్రెస్ కూటమి అనూహ్యంగా పుంజుకోవడంతో బీజేపీ ఖంగుతిన్నది. దక్షిణాదిలో తమిళనాడు(బీజేపీ కూటమి ఒక్క సీటులోనూ లీడ్‌లో లేదు), కేరళ(20 సీట్లల్లో బీజేపీ రెండు సీట్లల్లో మాత్రమే లీడ్‌లో)ల్లో ఇండియా కూటమికి తిరుగే లేకుండా ఫలితాలు కనిపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్(42 సీట్లల్లో 10 స్థానాల్లో టీఎంసీ 31, కాంగ్రెస్ 1 సీట్లలో లీడ్‌లో ఉన్నది), మహారాష్ట్ర(48 స్థానాల్లో 30కిపైగా సీట్లల్లో కాంగ్రెస్ కూటమి ముందంజ)ల్లో కూటమికి మంచి ఫలితాలు వస్తున్నట్టు తెలుస్తున్నది. ఏపీలో మాత్రం కూటమి బీజేపీకి ఎక్కువ కలిసివచ్చేలా ఉన్నది. ఇక ఎప్పటిలాగే మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, రాజస్తాన్ వంటి హిందీ బెల్ట్ రాష్ట్రాల్లో బీజేపీ పట్టు నిలుపుకున్నట్టు ఫలితాల సరళి వెల్లడిస్తున్నది. కాగా, హర్యానాలో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య టఫ్ ఫైట్ ఉన్నది. ఢిల్లీలో మాత్రం ఆప్ పట్టు నిలుపుకోకపోవడంతో బీజేపీ 5 సీట్లల్లో లీడ్‌లో ఉన్నది. ఛత్తీస్‌గడ్(11 సీట్లల్లో 10 సీట్లు), ఒడిశా(21 సీట్లల్లో 18 సీట్లు), జార?ండ్ (14 సీట్లల్లో 9 సీట్లు), హిమాచల్ ప్రదేశ్(4 సీట్లకుగాను 4 సీట్లు)లో బీజేపీ ఎక్కువ సీట్లల్లో ముందంజలో ఉన్నది. బిహార్‌లో ఎన్డీయే కూటమిలోని జేడీయూ మెజార్టీ స్థానాల్లో లీడ్‌లో ఉన్నది.కానీ, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినట్టుగా ఎన్డీయే కూటమి గెలుపు నల్లేరు మీద నడకలా లేదు.

కుప్పు కూలిన రైస్ మిల్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 4(నమస్తే ఉదయం):
మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు ఓ మిని రైస్ మిల్లు పై కప్పులు లేచిపోయి గోడలు కూలిపోయాయి. ఈ ఘటన గద్వాల మండలం గోనుపాడు గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాలకు వెళ్లితే గద్వాల పట్టణానికి చెందిన కపిల్ అనే వ్యక్తి గోనుపాడు గ్రామ శివారులో రాయచూరు రహదారి పక్కన గల వ్యవసాయపొలంలో రేకుల షెడ్డుతో ఓ మిని రైస్ మిల్లును నిర్మించుకున్నాడు. మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఈదురు గాలులకు రేకుల షెడ్డు పై కప్పులు పూర్తిగా లేచి పోవడంతో మిని రైసు మిల్లు ద్వంసం అయింది. రైస్ మిల్లులో గల నిల్వ చేసిన వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. జరిగిన నష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో పడినట్లు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

Printed and Published M. DAMODAR REDDY on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.